# 2009 - 2011 'తానా' నూతన కార్యవర్గం

తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా TANA అధ్యక్ష పదవికి శ్రీ తోటకూర ప్రసాద్ ఎన్నిక అయ్యారు. 2011 నుంచి 2013 వరకు వీరు అధ్యక్షులుగా పదవీ బాధ్యత స్వీకరిస్తారు. 'తానా' ఎన్నికల ప్రక్రియ పూర్తి అయినట్లు ఎలక్షన్ ఆఫీసర్ శ్రీ ఉమాపతి రెడ్డి ప్రకటించారు. 2009-2011ల మధ్య 'తానా'కు సేవలందించే కార్యవర్గ సభ్యులు మరియు ఇతర సభ్యుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

| | |
|---|---|
| ప్రెసిడెంట్ | శ్రీ కోమటి జయరాం |
| ప్రెసిడెంట్(ఎలక్ట్) | శ్రీ ప్రసాద్ తోటకూర |
| సెక్రటరీ | శ్రీ మోహన్ నన్నపనేని |
| ట్రెజరర్ | శ్రీ రామ్ యలమంచిలి |
| జాయింట్ సెక్రటరీ | శ్రీ వీరు ఉప్పల |
| జాయింట్ ట్రెజరర్ | శ్రీ విద్యాసాగర్ మారమ్‌రెడ్డి |

### ప్రాంతీయ ఉపాధ్యక్షులు:

| | |
|---|---|
| నార్త్ ఈస్టు | శ్రీ వెంకట్ గరికపాటి |
| ఈస్టు | శ్రీ సుబ్బారావు కొల్లా |
| సౌత్ ఈస్ట్ | శ్రీ సూర్య సీగసనేని |
| నార్త్ | శ్రీ రవి వల్లభనేని |
| సౌత్ వెస్టు | శ్రీ మురళి వెన్నమ్ |
| వెస్టు | శ్రీ వెంకట్ అల్లూరి |
| కెనడా | శ్రీ మధుసుదన్ చిగురుపాటి |

### ఫౌండేషన్ మెంబర్లు 4 సం॥లు

| |
|---|
| శ్రీ పాంబశివరావు బండారుపల్లి |
| శ్రీ శ్రీనివాసరావు గోగినేని |
| శ్రీ హరీష్ కోయ |
| శ్రీ వెంకట రమణ యార్లగడ్డ |

### బోర్డు ఆఫ్ ట్రస్టీస్ 4 సం॥లు

| |
|---|
| శ్రీమతి మణి అక్కినేని |
| శ్రీ నరేన్ కొడాలి |
| శ్రీ వెంకట సుబ్బారావు ఉప్పలపాటి |

### డోనర్ ట్రస్టీ 4 సం॥లు

| |
|---|
| శ్రీ ప్రసాద్ మక్కపల్లి |

## శ్రీ ప్రసాద్ తోటకూర :



ఇప్పటి వరకు తానా కార్యదర్శిగా కొనసాగిన శ్రీ తోటకూర ప్రసాద్ 'తానా' అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలలో విజయం సాధించారు. సమర్థవంతమైన వ్యక్తిగా, వ్యవహార దక్షత పుష్కలంగా ఉన్న వారిగా ఇప్పటికే 'తోటకూర' నిరూపించుకున్నారు. అమెరికాకు వచ్చింది మొదలు వీరు చేపట్టిన అనేక కార్యక్రమాల ఫలితంగా ఈ పదవి లభించటం సముచితమే. గత కొద్ది సంవత్సరాలుగా వీరు నిర్వహించిన, నిర్వహణలో ప్రధాన పాత్ర తీసుకొన్న అనేక కార్యక్రమాల వల్ల ఆటు కేవలం మన తెలుగు వారికే కాక, అమెరికాలోని భారతీయులలో మరియు తెల్ల వారిలో కూడా వీరు మంచి పేరు సంపాదించుకున్నారు. సమర్థత, నిబద్ధత ప్రమాణికంగా తీసుకుంటే అధ్యక్ష పదవి వీరిని వరించటం శుభపరిణామమే అని 'తానా' వెలుపల ఉన్న తెలుగువారు కూడా వ్యాఖ్యానించటం ఇక్కడ గమనించదగిన విషయం.

తానా ప్రధాన ఉద్దేశ్యాలయిన తెలుగు భాష, సంస్కృతుల పరిరక్షణ, 'అవసరాలలో, ఆపదలలో' ఉన్న తెలుగు వారికి తన వంతుగా ఆదుకోవటం, మాతృభూమితో సంబంధాలను 'సేవ మరియు సాంస్కృతిక కార్యక్రమాలతో పటిష్ఠ పరుచుకోవడం అనే వాటికి శ్రీ, తోటకూర ప్రసాద్ ఖచ్చితంగా కొనసాగించగలరని పలువురు నమ్ముతున్నారు. వీరు గతంలో చేపట్టిన అనేక కార్యక్రమాల పరంపర చూస్తే ఈ నమ్మకాన్ని శ్రీ ప్రసాద్ నిజం చేయగలరని విశ్వసించవచ్చు.

ఉన్నత విద్యా వంతుడైన శ్రీ తోటకూర ప్రసాద్ తెలుగు భాషాపరంగా, తెలుగు సంస్కృతీ పరంగా చక్కటి ఆసక్తి కనబరుస్తూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక తెలుగు భాషా కార్యక్రమాలు, తెలుగు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపజేస్తున్నారు. 'నెలనెలా తెలుగు వెన్నెల' అనే మంచి కార్యక్రమం ద్వారా వీరు చేస్తున్న భాషా సేవకు పలువురు పండితులు సైతం వీరిని అభినందిస్తున్నారు. ఇటు తెలుగు భాషా సంఘాలు, తెలుగు సేవా సంస్థలలో పేరు తెచ్చుకోవటమే కాక అటు అనేక భారతీయ సంస్థలలో కూడా వీరు కీలక పాత్ర పోషిస్తున్నారు.

# TANA organizes programs in Hyderabad

**A CORRESPONDENT**

The Telugu Association of North America felicitated mentally and physically challenged children in India at the Chaitanya Sravanti-2008 folk arts festival in Hyderabad, Andhra Pradesh, which featured the children participating in a sports competition and presenting cultural events.

A seminar on 'Telugu language attaining official language status — success and responsibility' was also part of the event. Dharma Rao, president, Telugu Language Federation, writer Ramesh Babu were presented the Sri Gidugu Rama Murthy Award and folk singer Chukka Sattayya was presented the Manapragada Narasimha Murthy Award.

In the sports contest at NTR stadium, more than 500 children participated. Pawan Kalyan, film actor and head of the youth wing of Telugu matinee idol Praja Rajyam Party, was the chief guest. K R Suresh, speaker of the Andhra Pradesh state assembly, was the chief guest for the cultural program. Mandali Budda Prasad, Andhra Pradesh's minister for poultry and animal husbandry, was the chief guest at the language seminar.



■ The award presentation ceremony



■ The seminar on the Telugu language